PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :145 | పేజీలు : 8 | వెల రూ.5 | బుధవారం. 10.06.2026

ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh




# ‘కాక్రోచ్’కు పోటీగా దేశంలో కొత్త పార్టీ..

## అనౌన్స్ చేసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి




ఢిల్లీ:ప్రభాత సూర్యుడు

దేశ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సోషల్ మీడియాలో కాక్రోచ్ జనతా పార్టీ సంచలనం సృష్టిస్తున్న వేళ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ మార్కండేయ కాట్జూ సరికొత్త రాజకీయ పార్టీని ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు.'ఇష్క్ కరో పార్టీ' పేరుతో ఆయన సరికొత్త రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించారు. ఇది కేవలం వ్యంగ్యంగా పెట్టిన పేరు కాదని.. దేశాన్ని పీడిస్తున్న నిరుద్యోగం, పేదరికం, బాలల్లో పౌష్టికాహార లోపం వంటి తీవ్రమైన సమస్యలపై పోరాడటమే ఈ పార్టీ ముఖ్య ఉద్దేశమని ఆయన ఎక్స్ వేదికగా వివరించారు.

**‘వాలెంటైన్స్ డే’ తరహా ప్రేమ వ్యవహారం కాదు:**
‘ఇష్క్ కరో పార్టీ’ పేరుతో రాజకీయం ప్రారంభించిన కాట్జూ ఈ విచిత్రమైన పేరు వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కొత్తగా స్థాపించబడిన ‘ఐకేపీ’ (ఇష్క్ కరో పార్టీ) ఒక జోక్, లేదా యువతీ యువకుల మధ్య ప్రేమను ప్రోత్సహించే ఒక రకమైన వాలెంటైన్స్ డే తరహా ప్రేమ వ్యవహారం కాదని, దేశంలోని విభిన్న వర్గాల మధ్య ఐక్యతను పెంపొందించే సామాజిక తత్వమని ఆయన వివరించారు. ప్రజలందరూ తమ విభేదాలను పక్కనబెట్టి ఒకటైనప్పుడే దేశ సమస్యలు అంతమవుతాయని ఆయన పేర్కొన్నారు. కాగా,

(మిగతా 3లో..)

# వ్యాపార ప్రణాళికలు సిద్ధం చేసుకోండి..

## మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్

ప్రభాత సూర్యుడు హైదరాబాద్:



మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, తెలంగాణను పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ ఏనాడు తమ పార్టీకి అధ్యక్షురాలిగా మహిళను నియమించలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం తొలి ఐదేళ్లలో ఒక్క మహిళకూ మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. మా ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు ఇచ్చామన్నారు. అమెరికాలో మహిళలకు ఓటు హక్కు వచ్చేందుకు వందల ఏళ్లు పడితే భారత్?కు స్వాతంత్ర్యం రాగానే మహిళలకు ఓటు హక్కు ఇచ్చిన ఘనత నెహ్రూ దక్కిందన్నారు. దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో మహిళా శక్తి మహాసభలో మాట్లాడిన సీఎం.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.4 వేల కోట్లు సున్నావడ్డీని ఎగొట్టి పోయిందని ఆడబిడ్డలతో పెట్టుకున్నవారెవరైనా అధికారంలో ఉంటారా? అని ప్రశ్నించారు. మహిళల పెట్టిన వాతలకు అధికారం దిగిపోయి కొందరు ఫామ్ హౌస్ పడుకుని ఏడుస్తున్నారన్నారు.

(మిగతా 3లో..)

# ప్రభుత్వ భూములను యుద్ధ ప్రాతిపదికన సర్వే చేయాలి

**: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

ప్రభాత సూర్యుడు సత్తుపల్లి:



ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను యుద్ధ ప్రాతిపదికన సర్వే చేయాలి అని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ ఎండి రెహానా కమల్ పాషా, రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి సత్తుపల్లి పట్టణ శివారులోని వేశ్య కాంతల చెరువు భూమిని మంత్రి పరిశీలించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైన తీరును రెవెన్యూ అధికారులు మంత్రి పొంగులేటికి వివరించారు.రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ భూమిపై నిష్పక్షపాతంగా సర్వే చేపట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూమి పేదలకు పంచేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, రెవెన్యూ రికార్డుల్లో పట్టా భూమి అయితే లబ్ధిదారులకు ఇవ్వండని, ప్రభుత్వ భూమి అయితే ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమికి సరిహద్దులు నిర్ధారించి ఫెన్సింగ్ వేయాలని రెవెన్యూ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ పర్యటనలో సత్తుపల్లి తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ, జేఈ పలువురు ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# వాహనదారులకు భారీ గుడ్‌న్యూస్..

## డ్రైవింగ్ లైసెన్స్‌లో భారీ మార్పులు..?

ఢిల్లీ: ప్రభాత సూర్యుడు



వాహనదారులకు ఆర్టీఓ సేవలు సులభతరం చేసేందుకు ఇప్పటికే కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వం త్వరలోనే మరో భారీ మార్పుకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలుస్తోంది. డ్రైవింగ్ లైసెన్స్‌లో వ్యాలిడిటీలో మార్పులు చేయబోతున్నట్లు తెలుస్తోంది. లైసెన్స్ వ్యాలిడిటీ ప్రస్తుతం 20 ఏళ్లు ఉండగా.. దాన్ని 50 ఏళ్లకు పెంచేందుకు కేంద్రం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. లైసెన్స్ గడువు పెంపుతో పాటు జారీ ప్రక్రియలో పలు మార్పులు తీసుకురావడం RTO ఆఫీసుల చుట్టూ తిరిగే పని (మిగతా 3లో..)

# విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి శ్రీకారం



(మిగతా 3లో..)

# జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీపై

## మంత్రి పొంగులేటి హామీ



ప్రభాత సూర్యుడు ఖమ్మం:

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ – హెచ్ – 2843) ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 % ఫీజు రాయితీ కల్పించాలని టీడబ్ల్యూ జేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ స్థానిక ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో మంగళవారం వినతిపత్రం సమర్పించింది. దీనిపై స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్, డీఈవోలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రాన్ని కలెక్టర్ కు పంపాల్సిందిగా తన వ్యక్తిగత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. జర్నలిస్టుల్లో చాలామంది పేదలు, మధ్యతరగతి వర్గానికి చెందినవారని, చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రంలో పేర్కొంది.అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు కాబట్టి వారిని అవకాశం ఉన్న మేరకు ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉన్నదని జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు సామాన్యుడికి అందుబాటులో లేవని అన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు తమ పిల్లలను చదివించుకోవటం భారం అవుతోందని పేర్కొన్నారు . ప్రతీ ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో సెక్షన్ కు నలుగురు చొప్పున పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునే అవకాశం కల్పించాలనే నిబంధన ఉన్నా ఏ ఒక్కచోటా (మిగతా 3లో..)

# పేదలను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



ప్రభాత సూర్యుడుభద్రాద్రి కొత్తగూడెం:


అర్హులైన పేదలందరికీ సొంత గూడు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అనేది నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో మంగళవారం ఆయన సుడిగాలి పర్యటన చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి.. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడంతో పాటు నూతన గృహాలకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు.

**పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు.. కట్కూరుకే తొలి ప్రాధాన్యం**
దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న పూసుకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని కట్కూరులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఫేస్-1 కింద లబ్ధిదారు యాట్ల శ్రీదేవి ఇంటిని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పూసుకుంటలో మరో లబ్ధిదారు పూనెం రాధ నూతన గృహాన్ని స్థానిక మహిళ యాట్ల నాగమ్మతో కలిసి ప్రారంభించి, గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా గ్రామంలో అందరికీ ఇళ్లు రాలేదన్న విషయాన్ని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన, రెండో విడతలో కట్కూరు గ్రామానికే తొలి ప్రాధాన్యం ఇచ్చి అందరికీ ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు సూచించారు.
(మిగతా 3లో..)

# గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్‌లో కీలక మార్పు..

## రూ.13 వేల కోట్లతో కొత్త గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు

ఢిల్లీ: ప్రభాత సూర్యుడు




గ్రేట్ నికోబార్‌లో కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే మొత్తం రూ.81,000 కోట్ల మెగా డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌పై దేశంలో పెద్ద ఎత్తున రాజకీయ వివాదం నడుస్తోంది. ఈ ప్రాజెక్ట్ వల్ల అక్కడి దట్టమైన అడవులు అంతరించిపోతాయని, స్థానిక షోంపెన్ గిరిజన తెగలకు ముప్పు పొంచి ఉందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ‘గ్రీన్ ఓవర్ గ్రీడ్’ అనే నినాదంతో ఆయన ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతున్న తరుణంలో కేంద్రం గ్రేట్ నికోబర్ ప్రాజెక్టులో కీలక మార్పులు చేస్తూ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం అక్కడ ఉన్న భారత నౌకాదళ ఎయిర్‌ఫీల్డ్ ఐఎన్ఎస్ బాజ్‌ను విస్తరించాలనే ప్రతిపాదనను రక్షణ మంత్రిత్వ శాఖ పక్కనబెట్టింది. అందుకు బదులుగా గ్రేట్ నికోబార్‌లోని ఆగ్నేయ తీరంలో ఉన్న చింగెన్ గ్రామం వద్ద ఏకంగా రూ.13 వేల కోట్ల భారీ వ్యయంతో సరికొత్త గ్రీన్‌ఫీల్డ్ సివిల్-మిలిటరీ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించాలని నిర్ణయించింది. ఇది కేవలం మిలటరీ అవసరాలకే కాకుండా, భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని ఓ టూరిజం పరంగా వాణిజ్య కేంద్రంగా మార్చేందుకు పౌర విమానయాన రంగానికి కూడా ఉపయోగపడనుంది. (మిగతా 3లో..)

# ఆర్అండ్‌బీ శాఖలో అవినీతి తిమింగలం బట్టబయలు?

### ఈఎన్‌సీ మోహన్ నాయక్‌పై ఏసీబీ మెరుపు దాడులు
### రూ.200 కోట్లకు పైగా అక్రమ ఆస్తులు గుర్తించినట్లు సమాచారం
### నగదు, బంగారం, భూములు, విలాసవంతమైన ఆస్తుల పత్రాలు స్వాధీనం



ప్రభాత సూర్యుడు/హైదరాబాద్, జూన్ 9 (ప్రత్యేక ప్రతినిధి) :తెలంగాణ ప్రభుత్వంలోని కీలక శాఖలలో ఒకటైన రోడ్లు ఙ భవనాల (ఆర్అండ్‌బీ) శాఖలో భారీ అవినీతి వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఆ శాఖ ఇంజినీర్-ఇన్-చీఫ్ (ఈఎన్‌సీ) జె. మోహన్ నాయక్‌పై ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం తెల్లవారుజామున రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో సోదాలు నిర్వహించారు. ఈ దాడులతో ప్రభుత్వ వర్గాల్లో తీవ్ర కలకలం రేగింది. ఏసీబీ అధికారులు హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లోని మోహన్ నాయక్ నివాసాలు, కార్యాలయాలు, బంధువులు మరియు అనుచరులకు సంబంధించిన ఆస్తులపై ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఉదయం నుంచే ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి పలు కీలక పత్రాలు, బ్యాంకు లావాదేవీల వివరాలు, స్థిరాస్తుల రికార్డులను పరిశీలించినట్లు సమాచారం. భారీగా బయటపడిన ఆస్తులుసోదాల్లో భారీ మొత్తంలో నగదు, బంగారం, స్థలాలు, ఫ్లాట్లు, వ్యవసాయ భూములు, వాణిజ్య సముదాయాలకు సంబంధించిన పత్రాలు లభించినట్లు తెలిసింది. అంతేకాకుండా కుటుంబ సభ్యులు, బంధువుల పేర్లపై కొనుగోలు చేసినట్లు భావిస్తున్న ఆస్తుల వివరాలు కూడా ఏసీబీ దృష్టికి వచ్చినట్లు సమాచారం.ప్రాథమిక లెక్కల ప్రకారం మోహన్ నాయక్ కుటుంబానికి సంబంధించిన ఆస్తుల విలువ రూ.200 కోట్లకు పైగానే ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే పూర్తి స్థాయిలో ఆస్తుల మూల్యాంకనం పూర్తయిన తర్వాతే ఖచ్చితమైన విలువ వెల్లడయ్యే అవకాశం ఉంది.ఆదాయానికి మించిన ఆస్తులే లక్ష్యంగా దర్యాప్తుమోహన్ నాయక్ తన అధికార పదవిని దుర్వినియోగం చేసి కాంట్రాక్టులు, టెండర్లు, నిర్మాణ పనులకు సంబంధించిన నిర్ణయాల్లో అక్రమ ప్రయోజనాలు పొందినట్లు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ ప్రాథమిక విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. ఆ విచారణలో లభించిన ఆధారాల మేరకే కోర్టు అనుమతులతో ఈ సోదాలు నిర్వహించినట్లు సమాచారం.ఆయన అధికారిక ఆదాయంతో పోలిస్తే ఆస్తుల విలువ అనేక రెట్లు అధికంగా ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసే అవకాశాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిసింది.ప్రభుత్వ శాఖల్లో చర్చనీయాంశంఆర్అండ్‌బీ శాఖ రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు నిర్వహించే కీలక విభాగం. అలాంటి శాఖలో అత్యున్నత స్థాయి అధికారిపై అవినీతి ఆరోపణలు రావడం, ఏసీబీ దాడులు జరగడం అధికార యంత్రాంగంలో సంచలనంగా మారింది. ప్రభుత్వ ఉన్నతాధికారుల మధ్య ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఇంకా కొనసాగుతున్న సోదాలు ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్న పత్రాలు, డిజిటల్ డేటా, బ్యాంకు ఖాతాల లావాదేవీలు, పెట్టుబడుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో గుర్తించిన ఆస్తుల మార్కెట్ విలువ, కొనుగోలు వివరాలు, నిధుల మూలాలపై కూడా ఆరా తీస్తున్నారు.సోదాలు పూర్తయిన అనంతరం అధికారిక ప్రకటన విడుదల చేసి పూర్తి వివరాలను వెల్లడించే అవకాశం ఉందని ఏసీబీ వర్గాలు తెలిపాయి.రాష్ట్రవ్యాప్తంగా సంచలనంఇటీవలి కాలంలో ప్రభుత్వ ఉన్నతాధికారులపై జరిగిన అతిపెద్ద ఏసీబీ చర్యలలో ఇదొకటిగా భావిస్తున్నారు. రూ.200 కోట్లకు పైగా అక్రమ ఆస్తులున్నాయనే ప్రచారం నేపథ్యంలో ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. దర్యాప్తు మరింత లోతుగా సాగితే మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు.

# జూన్ 20న రాష్ట్రవ్యాప్తంగా 2వ జాతీయ లోక్ అదాలత్



ప్రభాత సూర్యుడు వరంగల్ , జూన్ 9: తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టుల్లో, హైకోర్టుతో సహా 2026 జూన్ 20న రెండవ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా వివిధ రకాల సివిల్ కేసులు, రాజీకి అనువైన క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాద పరిహార కేసులు, బ్యాంకు రుణాలకు సంబంధించిన వివాదాలు, కుటుంబ సమస్యలు తదితర కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు.న్యాయపరమైన వివాదాలను తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ ఉత్తమ వేదికగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పెండింగ్ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని కోరారు.అలాగే సంబంధిత శాఖల అధికారులు, న్యాయ సేవా సంస్థలు లోక్ అదాలత్‌పై విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు.

## వంటగ్యాస్ ధరల పెంపుపై పీఓడబ్ల్యూ ఆందోళన

### ఖాళీ సిలిండర్లతో వినూత్న నిరసన.. కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు

ప్రభాత సూర్యుడు/నార్కట్‌పల్లి, జూన్ 9: కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను వరుసగా పెంచుతూ సామాన్య ప్రజలపై అదనపు భారం మోపుతోందని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర విమర్శించారు.




పెంచిన గ్యాస్ ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నార్కట్‌పల్లి మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో ఖాళీ గ్యాస్ సిలిండర్లతో పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ, గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ల ధరలను మళ్లీ పెంచడం పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారాన్ని మరింత పెంచిందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో గ్యాస్ ధరల పెంపు కుటుంబ బడ్జెట్‌ను దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులను కారణంగా చూపుతూ ఇంధన ధరలు పెంచడం ప్రజలపై భారాన్ని మోపే చర్యేనని అన్నారు. సామ్రాజ్యవాద దేశాల మధ్య జరుగుతున్న ఘర్షణలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటి భారం చివరకు సాధారణ ప్రజలపై పడుతోందని పేర్కొన్నారు.బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను అనేకసార్లు పెంచిందని ఆరోపించిన ఉపేంద్ర, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

## నల్లగొండలో దారుణ హత్య...

### యువకుడిని బండరాళ్లతో మోది హతమార్చిన దుండగులు

ప్రభాత సూర్యుడు /నల్లగొండ, జూన్ 9: నల్లగొండ పట్టణం మంగళవారం ఉదయం మరోసారి ఉలిక్కిపడింది. పట్టణంలోని హ్యాపీ హోమ్స్ ఎదురుగా ఉన్న వెంచర్‌లో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. గొల్లగూడ-పెద్దబండ ప్రాంతానికి చెందిన సత్యనారాయణ కాలనీ నివాసి బోతు సాయిను గుర్తు తెలియని దుండగులు బండరాళ్లతో తలపై మోది అత్యంత క్రూరంగా హత్య చేసినట్లు ప్రాథమిక సమాచారం. ఘటనలో సాయి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది.సమాచారం అందుకున్న పోలీసు లు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. టూ టౌన్ సీఐ రాఘవరావు, తిప్పర్తి ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతోంది. హత్య జరిగిన తీరును పరిశీలించేందుకు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దించారు.ఘటన విషయం తెలిసిన వెంటనే మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకున్నారు.



దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, ప్రాథమికంగా ఇది హత్య కేసుగా కనిపిస్తున్నదని, అన్ని కోణాల్లో విచారణ చేపట్టామని తెలిపారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరిస్తున్నామని, కేసు నమోదు చేసి లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నామని వెల్లడించారు. హత్యకు పాల్పడిన నిందితులను త్వరలోనే గుర్తించి అరెస్ట్ చేస్తామని పోలీసులు తెలిపారు.

# ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

### పర్యటనకు ఘన స్వాగతం
### భారీ బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ప్రభాత సూర్యుడు /స్టేషన్ ఘనపూర్, జూన్ 9: ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్టీ జెండా ఊపి ప్రారంభించారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ర్యాలీ ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. కాంగ్రెస్ జెండాలతో, నినాదాలతో కార్యకర్తలు ర్యాలీని విజయవంతం చేశారు.చిల్పూర్ మండలం పల్లగుట్టలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు తొలిసారిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం నాయకులు, అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతం లభిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట..
# వానకొండయ్య గుట్ట మైనింగ్ అనుమతుల రద్దు

ప్రభాత సూర్యుడు/దేవరుప్పుల, జూన్ 9: దేవరుప్పుల మండలంలోని వానకొండయ్య గుట్టపై ప్రతిపాదించిన మైనింగ్ కార్యకలాపాలకు జిల్లా కలెక్టర్ అనుమతులను రద్దు చేయడం ప్రజల ఐక్య పోరాటానికి దక్కిన విజయమని జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి అన్నారు. మంగళవారం దేవరుప్పులలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



వానకొండయ్య గుట్టపై మైనింగ్ పేరుతో ప్రకృతి సంపదను దోచుకునే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ, స్థానిక ప్రజలు కలిసి అడ్డుకున్నారని పేర్కొన్నారు. ప్రజల అభ్యంతరాలు, ఉద్యమాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మైనింగ్ అనుమతులను రద్దు చేయడం ప్రజాస్వామ్య విజయమని అన్నారు.ఈ ఉద్యమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మొదటి నుంచి అండగా నిలిచి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. ప్రజల తరఫున ఆయన చేసిన కృషి ఫలితంగానే సమస్య పరిష్కార దిశగా అడుగులు పడ్డాయని చెప్పారు.ప్రజల ఆందోళనలను పట్టించుకోకుండా అధికార పార్టీ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే మౌనం పాటించడం బాధాకరమని విమర్శించారు. ప్రజల భూములు, కొండలు, పర్యావరణ పరిరక్షణ కోసం లకావత్ తండా వాసులు, భక్తులు, గ్రామస్తులు, బీఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా చేసిన ఉద్యమం ఫలితమే ఈ విజయం అని అన్నారు.
విచారణలో లోటుపాట్లు బయటపడటంతోనే మైనింగ్ అనుమతులు రద్దు అయ్యాయని, దీంతో ప్రజలు చేసిన ఆరోపణలు నిజమని తేలిందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల హక్కులు, ప్రకృతి సంపద పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మండల, గ్రామ నాయకులు, వానకొండయ్య లక్ష్మీనరసింహస్వామి భక్తులు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నల్గొండలో ఫాగింగ్ కార్యక్రమాలు ముమ్మరం

ప్రభాత సూర్యుడు/నల్లగొండ,, జూన్ 9:వర్షాకాలం నేపథ్యంలో దోమల వ్యాప్తిని నివారించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించేందుకు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని 07, 20, 27, 35 మరియు 42 డివిజన్లలో ప్రత్యేక ఫాగింగ్ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులను అరికట్టేందుకు ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.నగర ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంపై నివేదికను నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు.



# డీజీపీని కలిసిన బీఆర్ఎస్ నేత ఎనుగుల రాకేష్ రెడ్డి

### పోలీస్ ఉద్యోగాల భర్తీ, వయోపరిమితి పెంపుపై వినతి

ప్రభాత సూర్యుడు /హైదరాబాద్: తెలంగాణ డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎనుగుల రాకేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పోలీస్ ఉద్యోగార్థుల సమస్యలు, డిమాండ్లపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ, పోలీస్ అస్పిరెంట్ల బృందాన్ని ఆయన వెంట తీసుకెళ్లారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సుమారు 19 వేల పోలీస్ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని డీజీపీని కోరారు. అలాగే పోలీస్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థుల ప్రయోజనాల దృష్ట్యా వయోపరిమితిని పెంచాలని విజ్ఞప్తి చేశారు. కానిస్టేబుల్ పోస్టులకు గరిష్ట వయోపరిమితిని 36 సంవత్సరాలకు, ఎస్సై పోస్టులకు 38 సంవత్సరాలకు పెంచాలని సూచించారు.అదేవిధంగా జీవో నెం.46ను రద్దు చేసి గ్రామీణ ప్రాంతాల ఉద్యోగార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ డిమాండ్లపై డీజీపీ సీవీ ఆనంద్ సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వ దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్లి సాధ్యమైనంత మేర అనుకూల నిర్ణయం తీసుకునేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చినట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎనుగుల రాకేష్ రెడ్డి తెలిపారు.పోలీస్ ఉద్యోగార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



## నేపాల్ అంతర్జాతీయ పారిశుద్ధ్య సదస్సుకు బండి మణెమ్మ

ప్రభాత సూర్యుడు /హనుమకొండ, జూన్ 9 (ప్రతినిధి): నేపాల్‌లో ఈ నెల 12, 13 తేదీలలో జరగనున్న అంతర్జాతీయ పారిశుద్ధ్య సదస్సు (ఫాన్సా)లో పాల్గొని ప్రసంగించేందుకు హనుమకొండ జిల్లా కాజీపేటకు చెందిన సామాజిక కార్యకర్త శ్రీమతి బండి మణెమ్మకు ఆహ్వానం అందింది. ఈ సదస్సులో వరంగల్‌లో సెప్టిక్ ట్యాంకుల శుభ్రత, నిర్వహణ, పారిశుద్ధ్య వ్యవస్థ మెరుగుదల కోసం చేపట్టిన చర్యలపై ఆమె ప్రసంగించనున్నారు.పారిశుద్ధ్య రంగంలో ఆమె అందిస్తున్న సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ వేదికపై మాట్లాడే అవకాశం లభించడం పట్ల జిల్లా వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ బండి మణెమ్మను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సదస్సులో ఆమె విజయవంతంగా పాల్గొని జిల్లా, రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.బండి మణెమ్మకు లభించిన ఈ అవకాశం పారిశుద్ధ్య రంగంలో పనిచేస్తున్న మహిళలకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.



# విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి శ్రీకారం

**ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

ప్రభాత సూర్యుడుజనగామ: జనగామ జిల్లా ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో మంగళవారం విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్లకు శంకుస్థాపనతో పాటు నిర్మాణం పూర్తి చేసుకున్న సబ్‌స్టేషన్లు, 132/33 కేవీ సబ్‌స్టేషన్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. కార్యక్రమానికి ఘనపూర్ (స్టేషన్) ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షత వహించగా, వరంగల్ ఎంపీ కడియం కావ్య, పలు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో రూ. 60.62 కోట్ల వ్యయంతో చేపట్టిన విద్యుత్ అభివృద్ధి పనులకు ఉప ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ఈ పనుల ద్వారా మొత్తం 60,838 మంది వినియోగదారులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరనుంది. ఈ సందర్భంగా వేలేరు మండలం పీచరలో రూ. 43.92 కోట్ల వ్యయంతో నిర్మించిన 132/33 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే కొండాపూర్, సాగరం, కుర్చపల్లి గ్రామాల్లో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్లను ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. అదే విధంగా పల్లగుట్ట, లింగంపల్లి, నష్కల్ గ్రామాల్లో రూ. 9.66 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మూడు నూతన 33/11 కేవీ సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేశారు. ఈ సబ్‌స్టేషన్లు అందుబాటులోకి రావడంతో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడి రైతులు, గృహ వినియోగదారులు, చిన్న పరిశ్రమలకు ప్రయోజనం చేకూరనుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు కేటాయించిన రైతు సేవా కేంద్రం స్టాల్‌ను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించగా, తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో కార్యక్రమం కొనసాగింది. పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేదలను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

**పోడు రైతులకు భరోసా.. జాయింట్ సర్వేకు ఆదేశం**

అనంతరం పూసుకుంట గ్రామస్థులు తమ స్థానిక సమస్యలను మంత్రికి విన్నవించారు. విద్యుత్, సోలార్ లైట్ల ఏర్పాటుతో పాటు ప్రధానంగా పోడు భూముల పట్టాల సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి.. అటవీ, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుని తక్షణమే జాయింట్ సర్వే నిర్వహించి పోడు రైతుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అలాగే గ్రామంలో రోడ్డు నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ అంకిత్, సంబంధిత అధికారులకు సూచించారు.

**గత పాలకులపై ధ్వజం.. నిరంతర ప్రక్రియగా ఇళ్ల మంజూరు**

పట్వారిగూడెం రైతువేదిక వద్ద రాచూరుపల్లి, లచ్చాపురం గ్రామాలతోపాటు , దమ్మపేట మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొని ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని, అందులో భాగంగానే పలువురు లబ్ధిదారులకు నేడు పట్టాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గత పాలకుల తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు మాయమాటలతో ప్రజలను వంచించారని, నిధులు మంజూరు చేయకుండా ఇళ్ల నిర్మాణాలను గాలికి వదిలేశారని విమర్శించారు. రైతులను, పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ ఏకైక లక్ష్యమన్నారు. నియోజకవర్గానికి మరింత అధికంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మంత్రిని కోరారు.

**సంక్షేమ పథకాల అమలులో రాజీ లేదు..**

ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలను మంత్రి ఈ సందర్భంగా వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 1.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, రెండో విడతలో మరో 2.5 లక్షల ఇళ్లతో పాటు, హైదరాబాద్ నగరానికి ప్రత్యేకంగా లక్ష ఇళ్లు కేటాయించామన్నారు. రైతులకు రెండు సీజన్లలో రైతుభరోసా, రూ. 2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేశామని గుర్తుచేశారు. పేదలపై భారం తగ్గించేందుకు రూ. 500కే గ్యాస్ సిలిండర్, సన్న వడ్లకు రూ. 500 బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నామని వివరించారు. పేదల సంక్షేమమే ఊపిరిగా పనిచేస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మొద్దులగూడెం, నాయుడుపేట గ్రామంలో వివిధ బీటీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో బి.రాహుల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు, ఏఎంసీ చైర్‌పర్సన్ రాణి, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, హౌసింగ్ పీడీ సవేరాం, డీఈ ఖలీల్, ఏఈ రాము, తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీంద్రారెడ్డి పాల్గొన్నారు. వారితో పాటు స్థానిక సర్పంచుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కక్కిరాల రమేష్, చిన్నశెట్టి యుగంధర్, యారగోర్ల రాధకృష్ణ, పగడాల రాంబాబు గోపి శాస్త్రి,తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్‌కు బిగ్ షాక్..

**రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ**



ఢిల్లీ: ప్రభాత సూర్యుడు

రాజ్యసభ ఎన్నికల వేళ కాంగ్రెస్ సీనియర్ నేత, తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి ఆమె దాఖలు చేసిన రాజ్యసభ నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. నామినేషన్ పత్రాల్లో కీలక సమాచారాన్ని దాచారంటూ అధికార పక్షం ఇచ్చిన ఫిర్యాదుతో ఎన్నికల అధికారులు ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అయితే, మీనాక్షి నటరాజన్ నామినేషన్ దాఖలు చేసిన తర్వాత.. ఆమె సమర్పించిన అఫిడవిట్‌పై భారత ఎన్నికల సంఘానికి భారతీయ జనతా పార్టీ అధికారికంగా ఫిర్యాదు చేసింది. తెలంగాణలో ఆమెపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను అఫిడవిట్‌లో ఉద్దేశపూర్వకంగానే వెల్లడించలేదని బీజేపీ నేతలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు సంబంధించిన పూర్తి ఆస్తుల వివరాలను, బ్యాంకు నిల్వలను కూడా నామినేషన్ పత్రాల్లో స్పష్టంగా వెల్లడించలేదని బీజేపీ ఆరోపించింది. ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థులు తమపై ఉన్న కేసులు, ఆస్తులు, అప్పుల వివరాలను పూర్తిగా పారదర్శకంగా అఫిడవిట్‌లో పొందపరచాల్సి ఉంటుంది.

**నామినేషన్ రిజెక్ట్..**

బీజేపీ ఇచ్చిన ఫిర్యాదుపై లోతుగా విచారణ చేపట్టిన రిటర్నింగ్ అధికారి.. అఫిడవిట్‌లో కేసుల సమాచారం, ఆస్తుల వివరాలను దాచిపెట్టినట్లుగా ఆధారాలు లభించడంతో మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను తిరస్కరిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ తాజా పరిణామంతో ఒక్కసారిగా రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అనూహ్యంగా నామినేషన్ల పరిశీలనలోనే మీనాక్షి నటరాజన్ నామినేషన్ రిజెక్ట్ అవ్వడంతో రాజ్యసభ స్థానాల గెలుపు సమీకరణాలు మారే అవకాశం ఉంది.

# పీఓకేలో కాశ్మీరీల ఊచకోతపై స్పందించిన భారత్



ఢిల్లీ: ప్రభాత సూర్యుడు

పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని రావల్కోట్‌లో నిరసనకారులపై జరిగిన హింసపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. పీఓకేలో పోలీసుల క్రూరత్వం తీవ్రంగా ఉన్నట్టు నివేదికలు చెబుతున్నాయని అన్నారు. పాక్ చేసిన దుశ్చర్యలకు, దురాగతాలకు అంతర్జాతీయ సమాజం ఆ దేశాన్ని జవాబుదారీగా నిలబెడుతుందని ఆశిస్తున్నామని అన్నారు. పీఓకేలో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘన నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి పాకిస్థాన్ తప్పుడు వార్తలు, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తోందని ఆరోపించారు. పాకిస్థాన్ నుండి నకిలీ వార్తలు, వీడియోలు ఒకే రీతిలో వెలుబడుతున్నాయని.. దానిని భారత్ గమనించిందని అన్నారు.ఇది తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న ఒక నిస్సహాయ ప్రయత్నం అని అభివర్ణించారు. ఇదిలా ఉంటే పీవోకేలో జాయింట్ అవామీ యాక్షన్ కమిటీకి చెందిన కార్యకర్తలు తమ కమిటీని ప్రభుత్వం నిషేదించడంపై ఆందోళనలు చేపట్టారు. ఈ క్రమంలో నిరసనకారులు, భద్రతా దళాల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు నిరసనకారులపై దాడులు చేయడంతో 30 మంది మరణించారు. దాదాపు 200 మంది గాయపడ్డారు. అయితే నిరసనకారులు తమపై గెరిల్లా తరహా దాడులు చేయడం వల్లే తాము దాడి తుపాకులకు పని చెప్పాల్సి వచ్చిందని పోలీసులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో పీఓకే మరోసారి హాట్ టాపిక్ గా మారింది.

# 'కాక్రోచ్'కు పోటీగా దేశంలో కొత్త పార్టీ..

(మొదటి పేజీ తరువాయి)

ఈ కొత్త పార్టీలోకి రావాల్సిందిగా తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మోయిత్రాకు కాట్జూ బహిరంగంగా ఆహ్వానం పలికారు. ప్రస్తుతం కుల, మత, జాతి ప్రాతిపదికన విభజించబడిపోయామని ఈ చెడును ఎదుర్కొని, మన ప్రజలలో ఐక్యతను పెంపొందించడమే ఐకేపీ లక్ష్యం అన్నారు. కుల, మత, జాతి భేదం లేకుండా మన ప్రజలందరి పట్ల మనకు ప్రేమ (ఇష్క్) ఉండాలని అప్పుడే మన ప్రజలను వారి దయనీయ దుస్థితి నుండి విముక్తి చేయడానికి, ఆధునిక భావాలు గల నాయకుల నేతృత్వంలో మనం ఒక గొప్ప ప్రజా పోరాటాన్ని (జన సంఘర్ష్) చేయగలమన్నారు. ఈ మహత్తర కార్యంలో ఐకేపీ భారత ప్రజలకు మార్గనిర్దేశం చేస్తుందని అదే దీని లక్ష్యం అని తెలిపారు.. ఐకేపీలో చేరడానికి ఆసక్తి ఉన్నవారు ishqkaroparty@gmail.com ను సంప్రదించాలని తెలిపారు. ఇష్క్ కరో పార్టీ పేరు మార్చాలని నెటిజన్లు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కాట్జూ పేరు మార్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

**కాక్రోచ్ పార్టీ తీరుపై కాట్జూ విమర్శలు:**

ఇటీవల నీట్ పరీక్షల వివాదంపై జూన్ 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 'కాక్రోచ్ జనతా పార్టీ', దాని వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే పెద్ద ఎత్తున నిరసన చేపట్టిన వ్యూహాలను కాట్జూ తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న సీజేపీ పార్టీ డిమాండ్ అర్థరహితమన్నారు. ఒకవేళ ఆయన రాజీనామా చేసినా, మరో మంత్రి వస్తారని. దాంతో వ్యవస్థలో వచ్చే మార్పు ఏముంటుందని ప్రశ్నించారు.

# గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్‌లో కీలక మార్పు..

(మొదటి పేజీ తరువాయి)

**INS బాజ్' ఎందుకు అపారంటే..**

ప్రస్తుతం క్యాంప్‌బెల్ బే వద్ద ఉన్న ఐఎన్ఎస్ రన్‌వే పొడవు కేవలం 4,500 అడుగులు మాత్రమే. సైనిక అవసరాల కోసం దీనిని 10 వేల అడుగులకు విస్తరించాలని తొలుత భావించారు. అయితే, అక్కడి భౌగోళిక పరిస్థితులు, కొండల ప్రాంతం కావడం వల్ల ఈ విస్తరణ సాధ్యం కాదని రక్షణ రంగ సాంకేతిక అధ్యయనాల్లో తేలింది. ఇక ఓల్డ్ ఎయిర్‌పోర్ట్‌ను విస్తరించడం కంటే గలాథియా బే సమీపంలోని చింగెన్ వద్ద కొత్తగా ఎయిర్‌పోర్ట్ నిర్మించడం వల్ల పర్యావరణానికి, స్థానిక అడవులు, గిరిజన ప్రాంతాలకు తక్కువ నష్టం జరుగుతుందని నివేదకల్లో తేలింది.

**చైనాపై పకడ్బందీగా నిఘా..**

హిందూ మహాసముద్రంలో భారత్‌ను బలోపేతం చేసేందుకు గ్రీన్‌ఫీల్డ్ సివిల్–మిలిటరీ ఎయిర్‌పోర్ట్ అత్యంత కీలకం కానుంది. ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే మలాక్కా జలసంధి, చైనా నౌకలు ప్రయాణించే సిక్స్ డిగ్రీ ఛానల్‌కు ఈ ప్రాంతం చాలా దగ్గరగా ఉంటుంది. ఇక్కడి నుంచి భారీ రవాణా విమానాలు, యుద్ధ విమానాలు, అత్యాధునిక నిఘా డ్రోన్లను సులభంగా ఆపరేట్ చేయవచ్చు. సులభంగా హిందూ మహా సముద్రంలో చైనా నౌకాదళ కదలికలపై మనం మరింత గట్టి నిఘా పెట్టేందుకు కూడా అవకాశం ఉంటుంది

# వాహనదారులకు భారీ గుడ్‌న్యూస్..

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా కీలక సేవలను పూర్తిగా ఆన్‌లైన్ చేయాలని కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ యోచిస్తోందని, ప్రస్తుతం ఈ ప్రతిపాదనలపై ఉన్నత స్థాయి చర్చలు జరుగుతున్నాయని ఈ కథనం పేర్కొంది.

**ఆన్‌లైన్?లో ఓనర్‌షిప్ ట్రాన్స్‌ఫర్:**

డ్రైవింగ్ లైసెన్స్ గడువు పెంపుతో పాటు ఓనర్ షిప్ ట్రాన్స్ ఫర్స్ విషయంలో కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు సమాచారం. వాహనాల యాజమాన్య హక్కుల బదిలీ, పర్మిట్ల పునరుద్ధరణ ప్రక్రియలను వంద శాతం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారానే పూర్తి చేసేలా మంత్రిత్వ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధానం అమలులోకి వస్తే, వాహనదారులు సెకండ్ హ్యాండ్ వాహనాల క్రయవిక్రయాల కోసం ఆర్టీఓ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఓనర్‌షిప్ మార్చుకోవచ్చు. దీనివల్ల ప్రజలకు, రవాణా అధికారులకు సమయం భారీగా ఆదా అవుతుందని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజలకు రోజువారీ అనుభవాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ఈ రెండు ప్రతిపాదనలను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొంది. సేవలు అందుబాటులో ఉండేలా చూస్తూనే, పరిపాలనాపరమైన అడ్డంకులను తగ్గించడంలో డిజిటల్ వ్యవస్థలు సహాయపడగలవని ప్రభుత్వం భావిస్తోంది. సమీప భవిష్యత్తులోనే ఈ మార్పులను అమల్లోకి తీసుకుబోతున్నట్లు తెలుస్తోంది.

**రాష్ట్రాలకు ఆదాయానికి నష్టం ఉండదు:**

లైసెన్స్ గడువు పెంచడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయానికి గండిపడుతుందేమో అన్న అనుమానాలను అధికారులు పటాపంచలు చేశారు. లైసెన్స్ పొందడానికి లేదా ఇతర సేవల కోసం వసూలు చేసే రుసుములను ఆన్‌లైన్ సిస్టమ్స్ ద్వారా యథావిధిగా సేకరించవచ్చని స్పష్టం చేశారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే డ్రైవర్లకు నెగెటివ్ పాయింట్లు ఇచ్చే వ్యవస్థను తీసుకురాబోతున్నట్లు అధికారులు తెలిపినట్లు ఈ కథనం పేర్కొంది. పాయింట్ల ఆధారంగా వారి లైసెన్స్‌లను సస్పెండ్ చేయడం లేదా రద్దు చేయడం జరుగుతుందని దీనివల్ల నిర్లక్ష్యంగా నడిపే వాహనదారులకు అడ్డుకట్ట వేయవచ్చు అని ఒక ఉన్నతాధికారి తెలిపినట్లు స్పష్టం చేసింది.

# వ్యాపార ప్రణాళికలు సిద్ధం చేసుకోండి..

(మొదటి పేజీ తరువాయి)

**2034 వరకు అధికారం మనదే:**

అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్ సదుపాయం కల్పిస్తే కొంతమంది కడుపునొప్పితో ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టారన్నారు. వారితో ధర్నా చేయించి ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకం ఆపేందుకు కడుపులో విషం, కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని మండిపడ్డారు. ఉచిత బస్సుతో ఆడపిల్లల డ్రాపవుట్స్ తగ్గాయన్నారు. ఉచిత బస్సు పథకం కోసం రూ. 10 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. తెలంగాణ ఆర్థిక ప్రగతి ఆడబిడ్డల చేతులో ఉందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేసే వరకు విశ్రమించేదే లేదని మీకు ఏం కావాలన్నా చేయడానికి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మీ సోదరుడు ఉన్నాడని చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి వస్తానని వ్యాపార ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సరఫరా అంతా మహిళలకు అప్పగించే బాధ్యత నేను తీసుకుంటాన్నారు. దళారులు, దోపిడీదారులు, కమిషన్ ఏజెంట్లకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదన్నారు. మహిళల ఆశీర్వాదంతో 2034 వరకు అధికారంలో మేము ఉంటామన్నారు. మీకు అండగా ఉండే బాధ్యత నాది, సీతక్కది అన్నారు. మహిళా సంఘాలు కొనుగోలు చేసే బస్సులు ఆర్టీలో పెట్టుకునే బాధ్య ఈ ప్రభుత్వానిదని చెప్పారు. అదానీ, అంబానీలు చేసే వ్యాపారం మహిళల చేత చేయిస్తున్నామన్నారు.

# జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీపై మంత్రి పొంగులేటి హామీ

(మొదటి పేజీ తరువాయి)

ఇదీ సక్రమంగా అమలు అవుతున్న దాఖలాలు లేవన్నారు. పేద, మధ్యతరగతి వర్గానికి చెందిన జర్నలిస్టుల పిల్లల విషయంలోనైనా ఇదీ అమలయ్యేలా చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రతీ ప్రైవేటు, కార్పొరేటు పాఠశాల, కళాశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చేలా... సమాచార శాఖ మంత్రిగా ప్రభుత్వం తరపున ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరడంతో ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రభుత్వం నుంచి తగు ఆదేశాలు జారీ చేయిస్తానని మంత్రి స్పష్టతనిచ్చారు. మంత్రికి వినతి పత్రం సమర్పించిన వారిలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు మారెడ్డి నాగేందర్ రెడ్డి, మధుశ్రీ, జానీపాష, యాకేష్, గణేష్, పెంద్ర అంజయ్య, కొమిరె నాగేశ్వరరావు, అర్షద్, ఫయాజ్, యాకూబ్ పాష, శరత్, యూసుఫ్, యాస లక్ష్మారెడ్డి, డి. రవికుమార్, కొరకొప్పుల రాంబాబు, కరణబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చరణ్ లాంగ్ హెయిర్ వెనుక సుకుమార్ మాస్టర్ ప్లాన్?



చరణ్, పెద్ది కోసం ప్రత్యేకంగా లాంగ్ హెయిర్ లుక్‌ను మెయిన్‌టెయిన్ చేయగా, ఆ సినిమా పూర్తైన తర్వాత కూడా చరణ్ అదే లుక్ లో కనిపిస్తుండటం ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చకు దారితీసింది. మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత కీలకమైన దశలో ఉన్నారు. భారీ అంచనాల మధ్య రిలీజైన పెద్ది సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న చరణ్, ఆ సినిమా తర్వాత డైరెక్టర్ సుకుమార్‌తో చేయబోయే =జ17 ప్రాజెక్ట్ కారణంగా కూడా వార్తల్లో నిలుస్తున్నారు. అయితే ఈసారి డిస్కషన్ సినిమా కథ గురించి కాదు, చరణ్ లుక్ గురించే. చరణ్, పెద్ది కోసం ప్రత్యేకంగా లాంగ్ హెయిర్ లుక్‌ను మెయిన్‌టెయిన్ చేయగా, ఆ సినిమా పూర్తైన తర్వాత కూడా చరణ్ అదే లుక్ లో కనిపిస్తుండటం ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చకు దారితీసింది. సాధారణంగా స్టార్ హీరోలు ఒక సినిమా పూర్తైన వెంటనే తమ లుక్‌ను మార్చేస్తుంటారు. కానీ చరణ్ మాత్రం ఇప్పటికీ అదే హెయిర్ స్టైల్‌తో కనిపిస్తుండటంతో, దీనికి వెనుక ఏదైనా పెద్ద ప్లాన్ ఉందా అనే ప్రశ్నలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో అందరి దృష్టి సహజంగానే సుకుమార్ వైపు మళ్లింది. హీరోలను పూర్తిగా కొత్త కోణంలో చూపించడంలో సుకుమార్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. రంగస్థలంలో చరణ్‌ను చిట్టిబాబు పాత్రలో చూపించిన విధానం ఇప్పటికీ ప్రేక్షకుల మదిలో నిలిచిపోయింది. ఆ సినిమాలో చరణ్ మేకోవర్, బాడీ లాంగ్వేజ్, గెటప్ అన్నీ ఆడియన్స్ కు కొత్త అనుభూతిని ఇచ్చాయి. ఇప్పుడు మళ్లీ అదే కాంబినేషన్‌లో సినిమా వస్తుండటంతో, లాంగ్ హెయిర్ లుక్ వెనుక కూడా సుకుమార్ ఆలోచనే ఉండొచ్చనే ప్రచారం జరుగుతోంది. పెద్ది కోసం పెంచిన జుట్టును =జ17లోనూ ఉపయోగించేలా పాత్రను డిజైన్ చేశారా? లేక ఈ లుక్ ద్వారానే చరణ్ తన కొత్త క్యారెక్టర్ గురించి పరోక్షంగా క్లూ ఇచ్చేశారా? అనే చర్చ సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. మరోవైపు అభిమానుల్లో కూడా ఉత్కంఠ రోజురోజుకూ పెరుగుతోంది. చరణ్ ప్రతి పబ్లిక్ అపియరెన్స్‌లో కనిపించినప్పుడు ఆయన లుక్ గురించే చర్చ మొదలవుతోంది. చరణ్ అదే లుక్ లో ఉండటంతో =జ17 లుక్ కూడా ఇదేనా అంటూ ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. కొందరు అభిమానులు పెద్ది నుంచి =జ17కి ఒక ప్రత్యేక విజువల్ ట్రాన్సిషన్ ఉండొచ్చని అభిప్రాయపడుతుండగా, మరికొందరు ఇది పూర్తిగా కొత్త పాత్ర కోసం జరుగుతున్న ప్రిపరేషన్ అని భావిస్తున్నారు. ఈ విషయంపై అఫీషియల్ గా ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకపోయినా, చరణ్ లుక్ మాత్రం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఒక లుక్ చుట్టూ ఇంత డిస్కషన్ జరగడం కూడా ఆ స్టార్ పవర్‌కు నిదర్శనమనే చెప్పాలి. టీజర్ ఇంట్రెస్ట్ పెంచేలా.. అదే సమయంలో చరణ్ డెడికేషన్ గురించి కూడా ఇండస్ట్రీలో ప్రశంసలు వినిపిస్తున్నాయి. ఒక పాత్ర కోసం నెలల తరబడి ఒకే లుక్‌ను కొనసాగించడం అంత సులభమైన విషయం కాదు. ముఖ్యంగా వరుస ప్రాజెక్టులు, ఈవెంట్లు, బ్రాండ్ కమిట్‌మెంట్లు ఉండే స్టార్ హీరోలకు ఇది మరింత సవాలుగా మారుతుంది. అయినప్పటికీ చరణ్ అదే లుక్‌లో కనిపిస్తుండటం, ఆయన పాత్రల విషయంలో ఎంత కమిట్‌మెంట్‌తో ఉంటారో చూపిస్తోంది. ఈ నేపథ్యంలో చరణ్ జుట్టు వెనుక దాగి ఉన్న సీక్రెట్ ఏంటనే ప్రశ్నకు సమాధానం దొరికే వరకు =జ17పై ఆసక్తి, అంచనాలు మాత్రం ఇలాగే పెరుగుతూనే ఉంటాయని చెప్పాలి.

## చరణ్ పెద్ది పై అల్లు అర్జున్ రివ్యూ.. ఏమన్నారంటే..

దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన 'పెద్ది' సినిమా బాక్సాఫీస్ దగ్గర మంచి కలెక్షన్స్ అం దుకుంటోంది.



విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా వచ్చిన ఈ ప్రాజెక్ట్ పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ అయిన విషయం తెలిసిందే. ఇక సినిమాను చూసిన సినీ ప్రముఖులు వారి పాజిటివ్ రెస్పాన్స్ తో మరింత హైప్ పెంచుతున్నారు. ఇక ఈ సినిమాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రత్యేకంగా వీక్షించారు. సినిమా చూసిన వెంటనే బన్నీ పాజిటివ్ రెస్పాన్స్ ఇచ్చాడు. చిత్ర యూనిట్ తో పాటు హీరో రామ్ చరణ్ నటనపై రివ్యూ ఇచ్చారు. నిన్న రాత్రి పెద్ది సినిమా చూశానని చెబుతూ రామ్ చరణ్ మైండ్ బ్లోయింగ్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడని అల్లు అర్జున్ రాసుకొచ్చారు. చరణ్ యాక్టింగ్ చాలా రస్టిక్ గా ఉందని, సినిమాలో అతని బాడీ ట్రాన్స్ఫర్మేషన్, గ్రేస్ ఫుల్ డాన్స్ మూమెంట్స్ అద్భుతంగా ఉన్నాయని అభినందించారు. ప్రతి విషయంలో చరణ్ ది బెస్ట్ ఇచ్చాడని చెబుతూ.. తన బ్రదర్ ని చూస్తుంటే చాలా గర్వంగా ఉందని, ప్రేక్షకుల ప్రశంసలకు అతను పూర్తిగా అర్హుడని ట్వీట్ లో పేర్కొన్నారు. చరణ్ తో పాటే సినిమాలో ఇతర కీలక పాత్రలు పోషించిన నటీనటుల గురించి కూడా అల్లు అర్జున్ ప్రస్తావించారు. సినిమాలో జగపతిబాబు గారు స్ట్రైకింగ్ పర్ఫార్మెన్స్ ఇచ్చారని కొనియాడారు. ఇతర నటీనటులందరి యాక్టింగ్ బాగుందని చెబుతూ.. ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్ గా చేసిన హీరోయిన్ జాన్వీ కపూర్ కు తన ప్రత్యేకమైన ప్రేమను తెలియజేశారు. ఈ సినిమా కోసం తెర వెనుక కష్టపడిన టెక్నికల్ టీమ్ తో పాటు నిర్మాతలకు అల్లు అర్జున్ అభినందనలు తెలిపారు. కెప్టెన్ ఆఫ్ ది షిప్ బుచ్చిబాబు సానాకు ప్రత్యేక శుభాకాంక్షలు చెప్పారు. సినిమాలో ప్రతి ఒక్కరినీ చాలా బాగా ఎలివేట్ చేశారని, ముఖ్యంగా రామ్ చరణ్ గారిని ఒక అత్యున్నత స్థాయిలో ప్రెజెంట్ చేశారని దర్శకుడి పనితీరును అల్లు అర్జున్ మెచ్చుకున్నారు. సోషల్ మీడియాలో అల్లు అర్జున్ చేసిన ఈ ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. సాధారణంగా ఒక స్టార్ హీరో సినిమాను మరో స్టార్ హీరో మెచ్చుకుంటే ఇండస్ట్రీలో ఒక పాజిటివ్ వాతావరణం కనిపిస్తుంది. పెద్ది లాంటి భారీ బడ్జెట్ సినిమాకు లాంగ్ రన్ చాలా ముఖ్యం. ఇలాంటి సమయంలో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు ఉన్న హీరో నుంచి పాజిటివ్ రివ్యూ రావడం చిత్ర యూనిట్ కు కచ్చితంగా కలిసొచ్చే అంశమే. ఇప్పటికే కోస్తాంధ్ర విలేజ్ బ్యాక్ డ్రాప్ ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వడంతో సినిమాకు వసూళ్లు నిలకడగా వస్తున్నాయి. ఓపెనింగ్స్ పరంగా సత్తా చాటిన ఈ చిత్రం వీకెండ్ తర్వాత కూడా స్ట్రాంగ్ గా నిలబడాల్సిన అవసరం ఉంది. ఇలాంటి టైమ్ లో చరణ్ సినిమాకు అల్లు అర్జున్ వంద శాతం సపోర్ట్ ఇవ్వడం ఇరు వర్గాల అభిమానుల్లో జోష్ నింపుతోంది. సోషల్ మీడియాలో వచ్చిన ఈ బజ్ థియేటర్ల దగ్గర ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.

## 'అనుమాన పక్షి'కి కాశ్మీర్ నుంచి కాల్స్..

టీజర్ ఇంట్రెస్ట్ పెంచేలా.. యంగ్ హీరో రాగ్ మయూర్ లీడ్ రోల్ లో డీజే టిల్లు దర్శకుడు విమల్ కృష్ణ తెరకెక్కిస్తున్న ఎంటర్టైనింగ్ మూవీ అనుమాన పక్షి. యంగ్ హీరో రాగ్ మయూర్ లీడ్ రోల్ లో డీజే టిల్లు దర్శకుడు విమల్ కృష్ణ తెరకెక్కిస్తున్న ఎంటర్టైనింగ్ మూవీ అనుమాన పక్షి. రాజీవ్ చిలకా, రాజేష్ జగ్తియాని, హిరాచంద్ దండ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఆ సినిమాలో మెరిన్ ఫిలిప్ హీరోయిన్ గా నటిస్తోంది. ప్రిన్స్, బ్రహ్మాజీ, రాశి, అజయ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. జులై 10న ప్రేక్షకుల ముందుకు రానున్న ఆ సినిమా నుంచి తాజాగా విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. టీజర్ ను చూస్తే.. ప్రతి విషయాన్ని కూడా అనుమానించే వ్యక్తి చుట్టూ కథ తిరుగుతున్నట్లు తెలుస్తోంది. చిన్న విషయాల నుంచి పెద్ద విషయాల వరకు ప్రతి దాన్ని కూడా డౌట్ తో చూసే హీరో బిహేవియర్ ఫ్యామిలీ మెంబర్స్ కు కూడా ఇబ్బందిగా మారినట్లు చూపించారు. అతడి అనుమాన బుద్ధి వల్ల తల్లిదండ్రులు ఎదుర్కొనే పరిస్థితులను ఫన్నీగా చూపించినట్లు టీజర్ లో కనిపిస్తోంది. అయితే హీరో పెళ్లి నేపథ్యంలో కథ మరింత ఆసక్తికరంగా మలుపు తిరిగినట్లు తెలుస్తోంది. అతడి బుద్ధి తెలుసుకున్నప్పటికీ ఓ యువతి ఓకే చెప్పడం, ఆ తర్వాత చోటుచేసుకునే పరిణామాలు కథలో ప్రధానంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా "కాశ్మీర్ నుంచి ఫోన్లు వస్తున్నాయి.. ఇప్పుడేం చేయాలి?" అనే డైలాగ్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ డైలాగ్ వెనుక ఉన్న మిస్టరీ ఏమిటన్న ఇంట్రెస్ట్ టీజర్ రేకెత్తించింది. ఇక నటుడు అజయ్ పోలీస్ అధికారిగా కనిపిస్తూ కథలో ఇన్వెస్టిగేషన్ యాంగిల్ ను తీసుకువచ్చారు. అజయ్, రాశి పాత్రల మధ్య వచ్చే సీన్స్ ఫన్ అందించేలా ఉండనున్నాయని టీజర్ ద్వారా అర్థమవుతోంది. రాగ్ మయూర్ తన పాత్రలో నేచురల్ గా కనిపిస్తూ, ప్రతి విషయాన్ని కూడా అనుమానించే వ్యక్తిగా ఎంటర్టైన్మెంట్ అందించే ప్రయత్నం చేశారు. సినిమాలో డార్క్ కామెడీ, హారర్, ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ ను యాడ్ చేసినట్లు తెలుస్తోంది. కథను కొత్త తరహాలో చెప్పేందుకు దర్శకుడు విమల్ కృష్ణ ప్రయత్నించినట్లు కనిపిస్తోంది. పాత్రల ఆధారంగా వచ్చే కామెడీ, మిస్టరీ ఎలిమెంట్స్ కలిసి ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. డీజే టిల్లు వంటి బ్లాక్ బస్టర్ తర్వాత విమల్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్న సినిమా కావడంతో ఇప్పటికే ప్రాజెక్టుపై మంచి అంచనాలు ఉన్నాయి. అందుకు తగ్గట్టుగానే ప్రమోషన్లను కూడా మూవీ టీమ్ ముందుకు తీసుకెళ్తోంది. ఇటీవలే సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ ను స్టార్ట్ చేసిన మేకర్స్, పలు సాంగ్స్ ను రిలీజ్ చేశారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్న ఆ మూవీ షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఏదేమైనా టీజర్ తో సినిమా కథపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెరిగింది. కామెడీ, సస్పెన్స్, మిస్టరీ ఎలిమెంట్స్ తో రూపొందుతున్న అనుమాన పక్షి కొత్త ఎక్స్పీరియన్స్ ను అందిస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.




## నాగ చైతన్య కోసం మరోసారి భూమిక.. ఈసారి ఓటీటీలో

ప్రస్తుతం అక్కినేని వారి యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నాగ చైతన్య హీరోగా 'వృష కర్మ' అనే భారీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. దర్శకుడు వర్మ తెరకెక్కిస్తున్న ఈ సినిమా ఒక ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ గా రాబోతుంది. మరి ఈ సినిమా తర్వాత నాగ చైతన్య మరో క్రేజీ థ్రిల్లర్ కోసం సిద్ధం అయ్యాడు. అదే తన ఓటిటి సూపర్ హిట్ సిరీస్ దూత సీజన్ 2. దర్శకుడు విక్రమ్ కే కుమార్ తెరకెక్కించిన ఈ హారర్ థ్రిల్లర్ సిరీస్ కి సీజన్ 2 ని మేకర్స్ రీసెంట్ గానే షురూ చేశారు. ఇక దీనిపై మరో ఇంట్రెస్టింగ్ బజ్ ఇపుడు వినిపిస్తుంది. దీని ప్రకారం ప్రముఖ నటి భూమిక కీలక పాత్ర చేయనున్నట్టుగా తెలుస్తుంది. ఆల్రెడీ భూమిక నాగ చైతన్యతో 'సవ్యసాచి' సినిమాలో కనిపించిన సంగతి తెలిసిందే. సో ఇప్పుడు మరోసారి ఈ ఇద్దరి కలయిక రిపీట్ కానుంది అని చెప్పవచ్చు. గత సీజన్ లో ప్రింట్ మీడియా కాన్సెప్ట్ ఆధారంగా థ్రిల్ చేస్తే ఈసారి విక్రమ్ కొత్త కాన్సెప్ట్ తో రాబోతున్నారని తెలుస్తుంది. ఈ సిరీస్ కి నాగ చైతన్య హీరోగా నటించడమే కాకుండా నిర్మాతగా కూడా తన మొదటి ప్రాజెక్ట్ గా స్టార్ట్ చేసాడు.




## ది ప్యారడైజ్ వచ్చేది అప్పుడేనా..?

నాచురల్ స్టార్ నాని మోస్ట్ అవేటెడ్ మూవీ 'ది పారడైజ్' మరోసారి వాయిదా పడే దిశగా కనిపిస్తోంది. మొదట మార్చి 26న విడుదల కావాల్సిన ఈ చిత్రం, ఆ తర్వాత ఆగస్టు 21కి వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పుడు ఆ ఆగస్టు 21వ తేదీని మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న 'ఇరుముడి' సినిమా లాక్ చేసుకోవడంతో నాని సినిమా పోస్ట్‌పోన్ కాక తప్పని పరిస్థితి ఏర్పడింది. సినిమాకు సంబంధించిన కొంత వర్క్ ఇంకా పెండింగ్‌లో ఉండటమే ఈ ఆలస్యానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. సోషల్ మీడియాలో వినిపిస్తున్న తాజా సమాచారం ప్రకారం.. 'ది పారడైజ్' చిత్రం సెప్టెంబర్ నెలలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. అయితే, ఇది కేవలం ప్రచారం మాత్రమేనని, దీనిపై చిత్ర యూనిట్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉందని ఇండస్ట్రీ టాక్. బ్లాక్‌బస్టర్ 'దసరా' తర్వాత నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ది పారడైజ్' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రంలో కాయాదు లోహర్ హీరోయిన్ గా నటిస్తుండగా, కలెక్షన్ కింగ్ మోహన్ బాబు విలన్ పాత్రలో నటిస్తున్నాడు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తున్నాడు.




## రెడ్ డ్రెస్ లో అయేషా ఖాన్ స్టన్నింగ్ లుక్ !

ఏది ఏమైనా ఇంస్టాగ్రామ్ వేదికగా అయేషా ఖాన్ పంచుకున్న ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఏక్తా కపూర్ 'కసౌతీ జిందగీ కే'తో జూనియర్ ఆర్టిస్ట్ గా టెలివిజన్ అరంగేట్రం చేసిన అందాల తార అయేషా ఖాన్ 2019లో టెలివిజన్ షో బాలవీర్ రిటర్న్స్ ద్వారా విలన్ పాత్రలో విమర్శకుల ప్రశంసలు సొంతం చేసుకుంది. ఈ పాత్ర ద్వారా ఊహించని ఇమేజ్ అందుకున్న ఈ చిన్నది.. 2022లో ముఖచిత్రం అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ తర్వాత 2023లో వరల్డ్ బిగ్గెస్ట్ రియాలిటీ షో అయిన బిగ్ బాస్ హిందీ సీజన్ 17లో పోటీదారునిగా అడుగుపెట్టిన అయేషా ఖాన్.. హౌస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత 2014లో మరో రియాల్టీ షో అయిన ఖత్రోన్ కే ఖిలాడీలో కూడా పాల్గొనింది. ఇకపోతే ఈమె తెలుగు, హిందీలో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఓం భీమ్ బుష్ సినిమాలో రత్తాలు పాత్రతో అదరగొట్టిన ఈమె.. గ్యాంగ్ ఆఫ్ గోదావరి చిత్రంలో మోత అనే పాటలో తన డాన్స్ పెర్ఫార్మెన్స్ తో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఇక మనమే చిత్రంతో మరోసారి తెలుగు ప్రేక్షకులను అలరించింది. అలా తెలుగులో పలు చిత్రాలు చేసి తెలుగు ఆడియన్స్ ఆకట్టుకున్న ఈ చిన్నది.. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను అలరిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఇంస్టాగ్రామ్ వేదికగా మరో ట్రెండీ ఔట్ఫిట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో రెడ్ డ్రెస్ ధరించి హాట్ ఎక్స్పోజులతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేసింది. రెడ్ డ్రెస్ లో అందాలు ఆరబోస్తూ సెగలు పుట్టిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. ఈ ఫోటోలకు క్యాప్షన్ గా "నాకు అండగా ఉండు" అంటూ జోడించింది. ఇకపోతే షేర్ చేసిన ఫోటోలకు,



ఇచ్చిన క్యాప్షన్ కి అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తమ ఆలోచనలను అభిప్రాయాలను పంచుకుంటున్నారు. ఏది ఏమైనా ఇంస్టాగ్రామ్ వేదికగా అయేషా ఖాన్ పంచుకున్న ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అయేషా ఖాన్ విషయానికి వస్తే ముంబైలో జన్మించింది. ఈమె తండ్రి షహాబ్ ఖాన్ బీహార్ లోని పత్రిబరవాన్ లో జన్మించి, ముంబైలో స్థిరపడ్డారు. ఈమె సోదరుడు షహాబాజ్ ఖాన్ , ఇండియన్ మర్చంట్ నేవీలో అధికారిగా పనిచేస్తున్నారు. నిజానికి ఈమెకు లక్కీ భాస్కర్ సినిమాలో అవకాశం వచ్చినా.. షెడ్యూల్ సమస్యల కారణంగా ఈ చిత్రం నుండి తప్పుకుంది.. ఇక సన్నీ డియోల్ నటించిన గోపీచంద్ మలినేని జాట్ చిత్రంలో పోలీస్ అధికారిగా చిన్న పాత్ర పోషించింది. ఇక అలాంటి ఈమె ఆదిత్యధర్ దర్శకత్వంలో ధురంధర్ సినిమాలో షరారత్ అనే పాటలో క్రిస్టల్ డిసౌజా తో కలిసి సందడి చేసింది.

Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555